రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

ఫిబ్రవరి 23, 2014

# యు.పి.ఎ.-2 పాలనలో రాజ్య సభ

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

యు.పి.ఎ. పాలనలోని చివరి పార్లమెంటు సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా నేను ప్రతిపక్ష నాయకుడిగాను, మా పార్టీ నాయకుడిగాను వ్యవహరించిన రాజ్య సభ యొక్క గత ఐదేండ్ల వ్యవహారాలను నెమరువేసుకొనే అవకాశం వచ్చింది. గత ఐదెండ్లలో రాజ్య సభలో పాలక, ప్రతిపక్ష సభ్యులు విరివిగా పాల్గొన్న చాలా గొప్ప వాదనలను చూడడం నాకు చాలా సంతృప్తిగా ఉన్నది. అడ్డంకులు, ఎదురుబొదురు ఘర్షణల వలన చాలా విలువైన సమయం వృధా కావడం నాకు చాలాబాధ కలిగిస్తున్నది. విస్తారమైన వాదనల వలన ప్రజావసరాలను పూరించడమే కాకుండా, ప్రతిపక్షం, ఇతర సభ్యులు అడ్డంకులణు సృష్టించడం కంటే ఎక్కువగా సాధించేందుకు తోడ్పడుతుందని నాకు అర్ధం అయ్యింది. సంసిద్ధంగా ఉన్న ప్రతిపక్షంకు ప్రభుత్వంలోని సంసిద్ధంగా లేని మంత్రులను ఇరకాటంలో పెట్టేందుకు అవకాశం కలుగుతుంది.

గత ఐదెండ్లలో రాజ్య సభలో జరిగిన గొప్ప వాదనలను నెమరువేసుకొనే ప్రక్రియలో నేను నా సొంత వివరాలను తిరగేసాను. 2జి స్పెక్ట్రం కేటాయింపుల విషయంలో పూర్తీ నిజాలను బయటకు తీయడం వాటిని 2009 వర్షాకాల సమావేశాల్లో మూడు రోజులపాటు జరిగిన వాదనల్లో వెలువరించడం జరిగింది. ఆ కుంబకోణంలో ఆరోపితుడు, అప్పటి టెలికాం మంత్రి ఎ. రాజాకు తనను తాను కాపాడుకోవడానికి చాలా కష్టం అయ్యింది. అప్పటివరకు వెలుగులోకి రాని నిజాలు ఏవయితే ఆ చర్చలో భాగంగా వెలుగులోకి వచ్చాయో అవి ఇప్పుడు ఈ కేసుకు సంబంధించిన సి.బి.ఐ. నేరారోపణ పత్రంలో భాగం అయ్యాయి.

షర్మ్-ఎల్-షేఖ్ లో భారత ప్రధాన మంత్రి పాకిస్తాను ప్రధానితో కలిసి ఇచ్చిన సంయుక్త ప్రకటనలో ఉగ్రవాద కార్యకలాపాలపై భారత దేశం పాకిస్టానుతో చేసే మంతనాల విదానాలకు తాకట్టు పెట్టింది. షర్మ్-ఎల్-షేఖ్ లో

విడుదల చేసిన పత్రంపై ప్రధానమంత్రి ఇచ్చిన వివరాలపై రాజ్యసభలో విస్తృత చర్చ జరిగింది. ఆ చర్చ యొక్క నాణ్యత ఆ అంశం పై నిపునులనే తలదన్నే విధంగా ఉండెను.

డిసెంబరు 6, 1992 సంఘటనలపై జస్టిస్ లిబెర్హాన్ కమిషన్ నివేదికపై చర్చ పార్లమెంటు ఉభయ సభల్లో జరిగింది. సాయంత్రం ఆలస్యంగా కొనసాగిన చర్చలో సభ్యులు ఆ నివేదికలోని చాలా కీలకమైన నిజాలను, ఆరోపణలను, దానిలోని పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యలను ఎత్తిచూపారు. జస్టిస్ సౌమిత్ర సేన్ గారి దోషారోపణపై రాజ్య సభలో రెండు రోజులపాటు చర్చ జరిగింది. రాజ్య సభ ఒక కోర్టు రూపం దాల్చడం, సభ్యులు జడ్జి గారిని చాలా గంటల పాటు వినడం జరిగింది. జడ్జి వాదనలను విన్నతరువాత సభ్యులు తమ ముందు పెట్టిన నిజాలను పరిశీలించి చివరుకి ఆ జడ్జి నేరస్తుడని నిర్ణయించారు. ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించి దుబ్రి, కోక్రజ్హార్ లలో జరిగిన కల్లోలాలు, అక్కడి నుండి దేశంలో పలుప్రాంతాలకు వచ్చిన విద్యార్థులు, యువతపై దాడులపై రాజ్య సభలో పదేపదే చర్చించడం జరిగింది. ఈశాన్య రాష్ట్రాల అంశాలపై జాతీయ అవసరాల దృష్ట్యా, ఈ విషయాల ప్రాముఖ్యత దృష్ట్యా అన్నీ పార్టీల వారూ ఒక త్రాటిపైకి వచ్చారు.

అవినీతి అంశం రాజ్య సభను కుదిపేసింది. కామన్ వెల్త్ గేమ్స్ కుంబకోణం, బొగ్గు కేటాయింపుల కుంబకోణం, వి.వి.ఐ.పి.ల హెలికాప్టర్ల వ్యవహారంలో ముడుపులు లాంటి విషయాల నేపధ్యంలో దేశంలో పెరుగుతున్న అవినీతి అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. లోక్పాల్ బిల్లును ఇంకా పెద్ద ఎత్తున చర్చించారు. బలహీనమైన లోక్పాల్ బిల్లుకు చాలామంది సభ్యులు వ్యతిరేకముగా ఉండడంతో డిసెంబరు 29, 2011 నాడు అర్ధరాత్రి వరకు కొనసాగిన చర్చను అర్ధాంతరంగా ఆపడం జరిగింది. కానీ ఆబిల్లును రాజ్య సభ సెలక్టు కమిటీకి పంపడం జరిగింది, అది దానిని తీర్చి దిద్దడం, దాని సంపూర్ణ ముసాయిదాను చివరుకి రాజ్య సభ ఆమోదించడం జరిగింది. అవినీతి-వ్యతిరేక ధర్మయుద్ధానికి పూనుకొన్న అన్నా హజారే గారి అరెస్టుపై రాజ్య సభలో ఉన్నత స్థాయి చర్చ జరిగింది.

రాజ్య సభ 60 యేండ్లు పూర్తి చేసిన సందర్భంలో భారత ప్రజాస్వామ్యం స్తితిగతులను నేమరువేసుకొనే అవకాశం సభ్యులకు దక్కింది. ఒక పైరవికారిణి యొక్క ఫోను సంభాషణలను వెలువరించడం, అటువంటి చర్య ఉచితమేనా, కాదా అనే అంశంపై చర్చకు తావిచ్చింది, ప్రభుత్వ నిర్నయాల్లో పైరవీకారుల పాత్ర ఏమిటి అనే అంశం తీవ్ర చర్చకు దారితీసింది.

దాని ముందుకు పరిశీలనకు వచ్చిన వివిధ మత్రిత్వ శాఖల పని తీరును రాజ్య సభ పదేపదే చర్చించింది. రాజ్య సభ వివిధ చట్టాలను ఆమోదించింది. మహిళల రిజర్వేషన్ బిల్లు (దానిని ఇంకా లోక్ సభలో ఆమోదించలేదు), లోక్పాల్ చట్టం, ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టం, అణు ప్రమాదాల బాధ్యత బిల్లు, ఆహార బిల్లు, క్రొత్త భూ కొనుగోల్ల బిల్లు వాటిలో ముఖ్యమైనవి.  అణు ప్రమాదాల బాధ్యత చట్టం చర్చలో సాంకేతిక అంశాలను కూడా చర్చించారు, అది ఉన్నత ప్రమాణాల్లో కొనసాగింది. మహిళల రిజర్వేషన్ బిల్లు, తెలంగాణా ఏర్పాటు బిల్లు చర్చించేప్పుడు సభలో తీవ్ర వాదోపవాదాలు, గందరగోళం మధ్య సభ్యులు మాట్లాడవలసి వచ్చింది. చివరుకి గందరగోళంగా ఉన్నప్పటికీ చర్చ కొనసాగింది.

ఈ చర్చల్లో ఎక్కువ భాగాన్ని ప్రైవేటు వార్తా ప్రసారాలు కూడా ప్రసరించాయి, దానిని బట్టి చూస్తే చర్చల ప్రమాణాలు ప్రజల ఆసక్తిని కూడా చూరగొంటున్నాయని చెప్పవచ్చు. జస్టిస్ సౌమిత్ర సేన్ గారిపై నేరారోపణపై జరిగిన చర్చపై రాజ్య సభ కార్యదర్శి కార్యాలయం ఒక పుస్తకాన్ని ప్రచురించబోతున్నది.

రాజ్య సభ ఒక అశంపై చర్చిస్తే దానిని క్షుణ్ణంగా చర్చిస్తుంది. కొందరు సభ్యులు, ముఖ్యంగా సభాధ్యక్షులు సభలో జరుగుతున్న గందరగోళంపై విసిగిపోయారు. ఆయన ఒక సందర్భంలో ఇలా వ్యాఖ్యానించారు – రాజ్య సభ ఒక 'అరాచకవాదుల సమాఖ్య'. ఆ వ్యాఖ్య రికార్డుల్లో ఉండాలా వద్దా అన్న విషయంపై క్షుణ్ణంగా చర్చించాలని కోరుతూ సభ్యులు చాలాసేపు నిలబడడం విశేషం. కొందరు ఆ వ్యాఖ్యను అంగీకరించారు, కొందరు వ్యతిరేకించారు, ఒక సభ్యుడు 'అరాచక వాదులు సమాఖ్య' కూడా ఏర్పాటు చేయగలరా, అని వాపోయారు. అలా రాజ్య సభ ఒక మెరుగైన స్థాయిలో వ్యవహరించింది, అయితే ఇంకా మెరుగ్గా చర్చించ డానికి అవకాశం ఉండిఉంటే బాగుండేది.

✲✲✲✲✲